రాష్ట్రంలో విధ్వంస పాలన

ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత ధ్వజం

'ఆ చల్లని సముద్ర గర్భం' దృశ్యగీతం ఆవిష్కరణ

మనతెలంగాణ / హైదరాబాద్ : ప్రస్తుతం రాష్ట్రంలో విధ్వంసకర పరిపాలన జరుగుతున్నదని బిఆర్ఎస్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. నెమళ్ళు అరుస్తుంటే కన్నీళ్లు వస్తున్నాయని, లేళ్లకు నిలువ నీడ లేకుండా చేస్తున్న చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చెట్లను నరికి ప్రకృతి విధ్వంసానికి పాల్పడుతున్నారంటూ కంచ గచ్చిబౌలిలో జరుగుతున్న పరిణామాలపై ఆవేదన వ్యక్తం చేశారు. దాశరథి శత ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ జాగృతి రూపొందించిన 'ఆ చల్లని సముద్ర గర్భం' దృశ్యగీతాన్ని శుక్రవారం నగరంలో సహచర ఎంఎల్‌సి దేశపతి శ్రీనివాస్‌తో కలిసి ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి కవిత మాట్లాడుతూ...కెసిఆర్ హయాంలో తెలంగాణలో 7.7 శాతం అడవులు పెరిగాయనీ, ఇప్పుడు రాష్ట్రంలో చెట్లను పీకేసే పరిపాలన సాగుతున్నదని తెలిపారు. ప్రతి ప్రజా ఉద్యమంలో పాల్పంచుకున్న గొప్ప వ్యక్తి దాశరథి అని కీర్తించారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చిన దౌర్భాగ్యమైన ప్రభుత్వం రాష్ట్రంలో ఉందని ఎంఎల్‌సి కవిత విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ అయాచితం శ్రీధర్, మాజీ సరస్వతి పరిషత్ చైర్మన్ జూలూరి గౌరీశంకర్, కవి, రచయిత కాంచనపల్లి గోపవర్ధన్ రాజు, జాగృతి జనరల్ సెక్రటరీ నవీన్ ఆచారి, యునైటెడ్ ఫూలే ఫ్రంట్ కో కన్వీనర్ బొల్లా శివ శంకర్‌లున్నారు.

సిఫార్సు లేఖలను టిటిడి పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలి

లేకపోతే చెల్లుబాటు కావు

తెలంగాణ ప్రజాప్రతినిధులకు టిటిడి బోర్డు సూచన

మనతెలంగాణ/హైదరాబాద్ : తిరుపతి శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనం కోసం ప్రజాప్రతినిధులు ఇచ్చే సిఫార్సు లేఖలను ముందుగా టిటిడి పోర్టల్‌లో (https://cmottd. telangana. gov.in) లో అప్‌లోడ్ చేయాలని టిటిడి బోర్డు సూచించింది. ఈ సిఫార్సు లేఖల కోసం కంప్యూటర్ అప్లికేషన్‌ను రూపొందించి ఆ పోర్టల్ ను తెలంగాణ ప్రజాప్రతినిధులకు కోసం అందుబాటులోకి తీసుకొచ్చినట్లు టిటిడి తెలిసింది. తెలంగాణ ప్రజాప్రతినిధులు ఇచ్చే లేఖలన్నీ ఈ పోర్టల్ ద్వారానే జారీ చేయాలని టిటిడి సూచించింది. ఈ పోర్టల్ లో ఉన్న వివరాల ప్రకారమే భక్తులకు విఐపి బ్రేక్ దర్శనంతో పాటు 300 రూపాయల ప్రత్యేక దర్శనాలను తిరుమలలో కేటాయిస్తామని టిటిడి బోర్డు తెలిపింది. ఈ పోర్టల్‌లో లేని లేఖలను తిరుమల తిరుపతి దేవస్థానం వారు అంగీకరించరని పేర్కొంది. కావున ప్రజాప్రతినిధులు తిరుమల దర్శనం కోసం ఇచ్చే సిఫారసు లేఖలపై కచ్చితంగా ఆ ప్రజాప్రతినిధి సంతకం ఉండాలని టిటిడి సూచించింది. అనంతరం దానిని స్కాన్‌చేసి టిటిడి పోర్టల్‌లో అప్‌లోడ్ చేసి అనంతరం ఈ లేఖను టిటిడి లైజనింగ్ అధికారి వాట్సప్ నెంబర్‌కు పంపించాలని టిటిడి సూచించింది. అనంతరం ఈ ఒరిజినల్ లేఖను భక్తులకు అందించాలని టిటిడి సూచించింది. దర్శనానికి వచ్చే ఒకరోజు ముందు ఆ లేఖను తిరుపతిలోని టిటిడి కార్యాలయంలో అందించాలని టిటిడి పేర్కొంది.

గ్రూప్ 1 ఫలితాల్లో అవకతవకలు

బిఆర్ఎస్ నేత రాకేశ్‌రెడ్డి విమర్శ

మనతెలంగాణ/హైదరాబాద్ : రాష్ట్రంలో ఇటీవల ప్రకటించిన గ్రూప్ 1 ఫలితాల్లో అనేక అవకతవకలు జరిగాయని బిఆర్ఎస్ నేత రాకేశ్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు రాసిన వారిలో 40 శాతం మంది తెలుగు మీడియం అభ్యర్థులు ఉన్నారని, కానీ వారిలో ఒక్కరు కూడా టాప్ ర్యాంకులో ఎందుకు లేరని ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రంలో మెయిన్స్ పరీక్షలు మొత్తం 46 కేంద్రాల్లో జరగగా కేవలం 2 కేంద్రాల్లోనే 74 మంది ఎలా టాప్ ర్యాంక్ పొందారో చెప్పాలని టిజిపిఎస్‌సిని డిమాండ్ చేశారు. తెలుగు మీడియం అభ్యర్థి కూడా లేకపోవడం దారుణం అని పేర్కొన్నారు.

కెనరా బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) Syndicate Bank

మియాపూర్ బ్రాంచ్ (6221)
షాప్ నెం.141, శ్రీ సాయి బాలాజీ ఆవెన్యూ, గ్రౌండ్ ఫ్లోర్, మాతృశ్రీ నగర్, మియాపూర్, తెలంగాణ 500049. కాల్-9183329995362, 9885838587

డిమాండ్ నోటీసు (సెక్షన్ 13(2))

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 నందలి సెక్షన్ 13(2) క్రింద **డిమాండ్ నోటీసు.** మా పేరున మీ ద్వారా అమలు పరచిన సంబంధిత పత్రముల దృష్ట్యా ఈ క్రింది షెడ్యూల్‌లో మరింత వివరంగా తెలిపిన ఆస్తులను తనఖా పెట్టుట ద్వారా సెక్యూర్డ్ చేసి క్రింద తెలిపిన రుణము/రుణసదుపాయములను పొందినారు. కాని నిర్ధారించిన నియమనిబంధనల ప్రకారం మీ రుణములను విడిపించుకొనుటలో విఫలమైనారు. కావున బ్యాంకు వారు మీ ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించినారు. కావున సదరు చట్టములోని సెక్షన్ 13(2) క్రింద మొత్తము రుణములను చెల్లించి విడిపించుకోవలసిందిగా కోరుతూ ఈ నోటీసు జారీ చేయడమైనది.

రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులు : అంతటి జంగయ్య తండ్రి ఎ. గాలయ్య పి. నం. 19 కల్వంచ శాంతినగర్ వనస్థలిపురం హయత్‌నగర్ హైదరాబాద్, కె.వి.రంగారెడ్డి, తెలంగాణ-500070. **అంతటి అనిత భర్త ఎ. జంగయ్య,** పి.నెం. 19 కల్వంచ శాంతినగర్ వనస్థలిపురం హయత్‌నగర్ హైదరాబాద్, కె.వి.రంగారెడ్డి, తెలంగాణ-500070. **అంతటి జంగయ్య తండ్రి ఎ. గాలయ్య** ప్లాట్ నెం 83, సర్వే నెం. 149, 155, 156, 157, వార్డ్ నం 4, బ్లాక్ నెం. 11 అన్నగల్ హయత్‌నగర్ నగరం మరియు మండలం రంగారెడ్డి, తెలంగాణ-500070. **అంతటి అనిత భర్త ఎ. జంగయ్య,** ప్లాట్ నెం 83, సర్వే నెం 149, 155, 156, 157, వార్డ్ నెం 4, బ్లాక్ నెం 11 అన్నగల్ హయత్ నగర్ రెవెన్యూ గ్రామం మరియు మండలం, రంగారెడ్డి జిల్లా తెలంగాణ-500070

రావలసిన బకాయి మొత్తం : రూ.21,77,758.55 (రూపాయలు ఇరవై ఒక్క లక్షల డెబ్భై ఏడు వేల ఏడు వందల యాభై ఎనిమిది మరియు పైసలు యాభై ఐదు మాత్రమే), వడ్డీ మరియు ఇతర ఖర్చులతో కలిసి. ఎన్‌పిఏ తేదీ : 13.03.2025, డిమాండ్ నోటీసు తేదీ: 27-03-2025.

స్థిరాసెక్యూర్డ్ ఆస్తుల వివరములు : గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, హయత్‌నగర్ సర్కిల్, బ్లాక్ నం. 11, వార్డు నం. 4 క్రింద రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ రెవెన్యూమండలం, హయత్ నగర్ రెవెన్యూ గ్రామం అన్నగల్ పట్ట సర్వే నం.లు 149, 155, 156, & 157, లలో 267 చ.గ.లు. తత్సమానమైన 223.21 చ.మీ.ల విస్తీర్ణంగల ప్లాట్ నం. 83 లోని గృహము యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** పొరుగువారి భూమి, **పడమర:** ప్లాట్ నం. 82, **ఉత్తరం:** ప్లాట్ నం. 81, **దక్షిణం:** 25' వెడల్పు రోడ్డు, CERSAI SEC ID: 400056471601 సబ్ రిజిస్ట్రార్ హయత్‌నగర్ (దాక్యుమెంట్ నం. 3633/2017) **ప్రైవేట్ హోల్డర్ పేరు అంతటి జంగయ్య తండ్రి ఎ. గాలయ్య.**

ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోపుగా SARFAESI యాక్ట్ యొక్క సెక్షన్ 13(2) క్రింద ఈ నోటీసు నిబంధనలకు అనుగుణంగా పైన తెలియజేయబడిన ప్రకారం భవిష్యత్ వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయములతో మీ నుండి రావల్సిన పైన తెలియజేయబడిన మొత్తములు తిరిగి చెల్లించులలో పైన తెలిపిన వ్యక్తులైన మీరు విఫలమైనచో సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కులను మేము వినియోగించుకుంటాము. తదుపరి ముందస్తు అనుమతి లేకుండా షెడ్యూల్‌లో తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులపై ఏవైన లావాదేవీలు జరుపుటకు మిమ్మల్ని నిషేధించినారు. అంతేగాక సదరు చట్టము మరియు/లేదా ఏదేని అమలులో గల ఇతర చట్టం క్రింద మాకు లభించు ఏవేని ఇతర హక్కులకు భంగం కలగకుండా జారీ చేయడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులు విడిపించుకొనుటకు SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8) నిబంధనలను గమనించవలసిందిగా బ్రాంచ్ రికార్డులో లభించిన ఆఖరిగా తెలిసిన చిరునామాలకు తిరుగు రశీదుతో కూడిన రిజిస్టర్ పోస్టుద్వారా కూడా మీకు ఈ డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

ప్రదేశము: మియాపూర్, తేది 27.03.2025 — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) Syndicate Bank

మూదాపూర్ బ్రాంచ్ (3091),
నెం. 2-64/2/ఎ, ప్లాట్ నెం. 20 & 21, మేఘా హిల్స్, మూదాపూర్, శేరిలింగంపల్లి, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం - 500 081.

డిమాండ్ నోటీసు (సెక్షన్ 13(2))

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 నందలి సెక్షన్ 13(2) క్రింద **డిమాండ్ నోటీసు.** మా పేరున మీ ద్వారా అమలు పరచిన సంబంధిత పత్రముల దృష్ట్యా ఈ క్రింది షెడ్యూల్‌లో మరింత వివరంగా తెలిపిన ఆస్తులను తనఖా పెట్టుట ద్వారా సెక్యూర్డ్ చేసి క్రింద తెలిపిన రుణము/రుణసదుపాయములను పొందినారు. కాని నిర్ధారించిన నియమనిబంధనల ప్రకారం మీ రుణములను విడిపించుకొనుటలో విఫలమైనారు. కావున బ్యాంకు వారు మీ ఖాతాను **నిరర్థక ఆస్తిగా** వర్గీకరించినారు. కావున సదరు చట్టములోని సెక్షన్ 13(2) క్రింద మొత్తము రుణములను చెల్లించి విడిపించుకోవలసిందిగా కోరుతూ ఈ నోటీసు జారీ చేయడమైనది.

రుణగ్రహీతలు/ హామీదారులు మరియు తనఖాదారులు: శ్రీ. గేరా శ్రీనివాసరావు తండ్రి జి.సుబ్బారావు మారుమ్ మేఘన రెసిడెన్సీ, ఫ్లాట్ నెం. 402, శక్తినగర్, రోడ్ నెం.11, ఎల్‌బి నగర్, రంగారెడ్డి, తెలంగాణ-500074. **జి లావిడియానా భర్త. జి శ్రీనివాస్ రావు మారుమ్ మేఘన రెసిడెన్సీ,** ఫ్లాట్ నెం. 402, శక్తినగర్, రోడ్ నెం.11, ఎల్‌బి నగర్, రంగారెడ్డి, తెలంగాణ-500074. **మిస్. గేర ధరణి శ్రీ తండ్రి గేరా శ్రీనివాసరావు, మారుమ్ మేఘన రెసిడెన్సీ,** ఫ్లాట్ నెం 402, శక్తినగర్, రోడ్ నెం.11, ఎల్‌బి నగర్, రంగారెడ్డి, తెలంగాణ-500074. **శ్రీమతి లోడుగర్ల సౌమ్య ప్రవీణ తండ్రి లోడుగర్ల పాల్ విజయేంధర్, మారుమ్ మేఘన రెసిడెన్సీ,** ఫ్లాట్ నెం. 402, శక్తినగర్. రోడ్ నెం.11, ఎల్‌బి నగర్, రంగారెడ్డి, తెలంగాణ-500074. **మెస్సర్స్ మాగెస్ రోలా (ప్రిందర్స్ యుజమాని జి లుథియానా భర్త జి శ్రీనివాస్ రావు** ఫ్లాట్ నెం. 34, పార్ట్ ఎస్ నెం.550, లక్ష్మీనారాయణ కాలనీ, హైదరాబాద్, తెలంగాణ-500074.

బకాయి మొత్తం: రూ.1,13,88,290.80 (రూపాయలు ఒక కోటి పదమూడు లక్షల ఎనభై ఎనిమిది వేల రెండు వందల తొంభై మరియు పైసలు ఎనభై మాత్రమే) వడ్డీ మరియు ఇతర ఖర్చులతో కలిసి. ఎన్‌పిఏ తేదీ: 23-మే-2023, డిమాండ్ నోటీసు తేదీ: 26-03-2025.

స్థిరాస్తి/ సెక్యూరిటీ ఆస్తుల వివరాలు: ఎల్‌బి నగర్ సర్కిల్ పరిధి క్రింద గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రంగారెడ్డి జిల్లా, సరూర్‌నగర్ రెవెన్యూ మండలం, కర్మన్‌ఘాట్ గ్రామం, ఇంజినీర్స్ కాలనీ అనుకొని, వార్డు నెం.8, బ్లాక్ నెం.7 పట్టగల సర్వే నెం. 57/సి (పాత సర్వే నెం.57 భాగం)లలో ప్లాట్ నెం.లు 12 మరియు 13లపై 1120 చ.గ.ల మొత్తం భూమి విస్తీర్ణంలో 49 చ.గ.లు లేదా 40.96 చ.మీ.ల విస్తీర్ణం భూమి అవిభాజ్య వాటాతో కలిసి మారమ్మ మేఘన రెసిడెన్సీ లో కామన్ ఏరియాలు మరియు కారు పార్కింగ్‌లో కలిసి 1090 చ.అ.ల మొత్తం కార్పెట్ ఏరియా ఇం.నెం.8-2-103/12, 13/402 (పిటిఐన్ నెం.10308128071), 4వ అంతస్తులో నివాసిత ప్లాట్ నెం.402 యావత్తు. **ప్లాట్ సరిహద్దులు: ఉత్తరం:** కారిడార్, **దక్షిణం:** ఖాళీ ప్రదేశం, **తూర్పు:** ఖాళీ ప్రదేశం మరియు లిఫ్ట్, **పడమర:** మెట్లు మరియు ఖాళీ ప్రదేశం. **మొత్తం భూమికి సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం.లు 6, 7, 8 మరియు 9, **దక్షిణం:** 30' వెడల్పు రోడ్డు, **తూర్పు:** 25' వెడల్పు రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం.11. రిజిస్ట్రేషన్ ఎస్‌ఆర్‌ఓ రంగారెడ్డి ఈస్ట్ (దాక్యుమెంట్ 5275/2011) సిజఆర్‌ఎస్‌ఐ : సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఐడి : 100000218463, **ప్రైవేట్ హోల్డర్ పేరు: జి శ్రీనివాస్ రావు తండ్రి జి సుబ్బారావు.**

ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి **60 రోజులలోపుగా** SARFAESI యాక్ట్ యొక్క సెక్షన్ 13(2) క్రింద ఈ నోటీసు నిబంధనలకు అనుగుణంగా పైన తెలియజేయబడిన ప్రకారం భవిష్యత్ వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయములతో మీ నుండి రావల్సిన పైన తెలియజేయబడిన మొత్తములు తిరిగి చెల్లించులలో పైన తెలిపిన వ్యక్తులైన మీరు విఫలమైనచో, సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కులను మేము వినియోగించుకుంటాము. తదుపరి మా ముందస్తు అనుమతి లేకుండా షెడ్యూల్‌లో తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులపై ఏవైన లావాదేవీలు జరుపుటకు మిమ్మల్ని నిషేధించినారు. అంతేగాక సదరు చట్టము మరియు/లేదా ఏదేని అమలులో గల ఇతర చట్టం క్రింద మాకు లభించు ఏవేని ఇతర హక్కులకు భంగం కలగకుండా జారీ చేయడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులు విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8) నిబంధనలను గమనించవలసిందిగా మిమ్మల్ని కోరడమైనది. బ్రాంచ్ రికార్డులో లభించిన ఆఖరిగా తెలిసిన మీ చిరునామాలకు తిరుగు రశీదుతో కూడిన రిజిస్టర్ పోస్టుద్వారా మీకు ఈ డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

ప్రదేశం: మూదాపూర్, తేది: **26.03.2025.** — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

డిసిబి బ్యాంక్ లిమిటెడ్,
2వ అంతస్తు, హ్యోతి మెజెస్టిక్, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ - 500 034. **DCB BANK**

డిమాండ్ నోటీసు
SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద

దిగువ తెలిపిన రుణగ్రహీత(లు), సహ-రుణగ్రహీత(లు) అయిన మీరు మీ స్థిరాస్తులను (సెక్యూరిటీలను) తనఖాపెట్టుట ద్వారా డిసిబి బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణమును/ సదుపాయా(లు) వినియోగించుకున్నారు. తదుపరిగా మీరు విఫలమైన దృష్ట్యా మీ రుణాలు నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడినవి. **డిసిబి బ్యాంక్ లిమిటెడ్** బకాయి మొత్తములను రాబట్టుకొనుటకు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ది యాక్ట్)లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసును జారీచేసినారు. అందులోని విషయాలను మీకు అందజేసేందుకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 3(1)తో చదువబడు చట్టములోని సెక్షన్ 13(2) ప్రకారం ఇవ్వబడినది. రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు, తనఖాపెట్టిన ఆస్తులు, బకాయి మొత్తములు, సెక్షన్ 13(2) క్రింద పంపిన డిమాండ్ నోటీసు మరియు క్లయిమ్ చేసుకోవలసిన మొత్తము వివరాలు దిగువ ఇవ్వబడినవి.

క్ర.సం.	రుణగ్రహీత(లు) & సహ-రుణగ్రహీత(లు) హామీదారు పేరు మరియు చిరునామా, రుణ ఖాతా నం, రుణ మొత్తం	సెక్యూర్డ్ ఆస్తి చిరునామా	1) డిమాండ్ నోటీసు తేది 2) మొత్తం బకాయిలు 3) ఎన్‌పిఏ తేది
1.	**1. శ్రీ అక్బర్ అలీ ఖురాసీ అలియాస్ శ్రీ అక్బర్ ఏ ఖురాసీ 2. శ్రీమతి జాబేదాబీ అక్బర్ అలీ ఖురాసీ.** అందరి చిరునామా: 4-1-1237/1 అబిడ్స్, బొగ్గులకుంట, నాంపల్లి, హైదరాబాద్, జి.పి.ఓ. హైదరాబాద్- 500001 **ఋణ ఖాతా నెం:** 02752600001045 **మంజూరు చేయబడిన రుణ మొత్తం:** రూ.4,00,000/-	తెలంగాణ, ఇప్పుడు మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, గతంలో రంగారెడ్డి జిల్లా, కుత్బుల్లాపూర్ మండలం, కోనప్ల గ్రామంలో గల సర్వే నెం.105/ఇ లో గార్డెన్ హౌసింగ్ యొక్క రోస్ బ్లాక్-బి లోని గ్రౌండ్ ఫ్లోర్‌లో ఫ్లాట్ జి-2 గల ఆస్తి యావత్తు. 550 చ.అ.లు (కామన్ ఏరియాలతో కలిపి) సూపర్ బిల్టప్ ఏరియాతో. **సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ ప్రదేశం/ సదక మార్గం, **దక్షిణం:** కారిడార్ దక్షి మరియు ఖాళీ, **తూర్పు:** ఖాళీ మరియు ఫ్లాట్ నెం.జి-03, **పడమర:** ఫ్లాట్ నెం.జి-1 & ఖాళీ (సెక్యూర్డు ఆస్తులు)	1) 22-03-2025 2) 22 మార్చి 2025 నాటికి రూ.2,80,345.57/- (రూపాయలు రెండు లక్షల ఎనభై వేల మూడు వందల నలభై ఐదు మరియు పైసలు యాభై ఏడు మాత్రమే) 3)ఎన్‌పిఏ తేది: 29.12.2024
2.	**1. శ్రీ ఇమ్రాన్ లఖానీ, 2. శ్రీమతి కమీనా లఖానీ.** అందరి చిరునామా: 5-8-42 ఫ్లాట్ నెం.403, బి బ్లాక్, 3వ ఫ్లోర్, నందనం అపార్ట్‌మెంట్, దిరాగ్ అలీ లేన్ ఎదురుగా, ఫతే సుల్తాన్ లేన్, అబిడ్స్ నాంపల్లి, హైదరాబాద్-500001 **ఋణ ఖాతా నెం:** 02752600002363 **మంజూరు చేయబడిన రుణ మొత్తం:** రూ.35,16,932/-	హైదరాబాద్, నాంపల్లి, ఫతే సుల్తాన్ లేన్ పట్టగల మున్సిపల్ నెం.5-8-42 గల ఆవరణలో 30 చ.గ.ల భూమి అవిభాజ్య వాటాతో కలిపి 1000 చ.అ.ల బిల్టప్ ఏరియాతో నందనం అపార్ట్‌మెంట్‌గా పిలువబడే భవనంలో బ్లాక్-సి యొక్క మొదటి అంతస్తు (జి-ఎఫ్)పై ఫ్లాట్ నెం.సి-103/35 గల ఆస్తి యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం:** మార్గం, **దక్షిణం:** ఫ్లాట్ నెం.104/36, **తూర్పు:** ఖాళీ స్థలం, **పడమర:** మార్గం (సెక్యూర్డు ఆస్తులు)	1) 22-03-2025 2) 22 మార్చి 2025 నాటికి రూ. 35,73,177.72/- (రూపాయలు ముప్పై ఐదు లక్షల డెబ్భై మూడు వేల నూట డెబ్భై ఏడు మరియు పైసలు డెబ్భై రెండు మాత్రమే) 3)ఎన్‌పిఏ తేది: 02.01.2025
3.	**1. శ్రీ గద్ది నవీన్, 2. శ్రీమతి గద్ది విజయలక్ష్మి** అందరి చిరునామా: ఇం.నెం.3-21, ఘన్‌పూర్, థూప్రాన్, తెలంగాణ 502334 **ఋణ ఖాతా నెం:** DRBLHYD00534218 **మంజూరు చేయబడిన రుణ మొత్తం:** రూ.21,10,000/-	తెలంగాణ, మెదక్ జిల్లా, థూప్రాన్ మండలం, ఘన్‌పూర్ గ్రామంలో గల సర్వే నెం.620 మినిమం ఏరియాలో 1594 చ.అ.ల మొత్తం ప్లింత్ ఏరియా 1062 చ.అ.లు (గ్రౌండ్ ఫ్లోర్) 532 చ.అ.లు (మొదటి అంతస్తు) ప్లింత్ ఏరియాతో 174.66 చ.గ.లు లేదా 146.03 చ.మీ.లకు సమానమై విస్తీర్ణం అల్‌సిసి రూఫ్ ఇం.నెం.3-17, 3-18 యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం:** రోడ్డు, **దక్షిణం:** ఐదం లక్ష్మయ్య ఇల్లు, **తూర్పు:** పైరి నంది, **పడమర:** పైరి నంది (సెక్యూర్డు ఆస్తులు)	1) 25-03-2025 2) 24 మార్చి 2025 నాటికి రూ. 18,97,195/- (రూపాయలు పద్దెనిమిది లక్షల తొంభై ఏడు వేల నూట తొంభై ఐదు మాత్రమే) 3)ఎన్‌పిఏ తేది: 04.03.2025
4.	**1. శ్రీ మామిళ్ల ఆనార్థన్, 2. శ్రీమతి మామిళ్ల అంజమ్మ** అందరి చిరునామా: 1-2-2/3 కాప్రా, యధ్గార్‌రెడ్డి, గూడ, హైదరాబాద్ - 500062 **ఋణ ఖాతా నెం:** DRHLBAJ00572218 **మంజూరు చేయబడిన రుణ మొత్తం:** రూ.30,00,000/-	మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, కీసర మండలం, గౌరుమకుంట గ్రామం, డిపిఎస్ కృష్ణ నగర్ ఫేజ్-1 పట్టగల సర్వే నెం.లు 157, 163, 164, 165, 166 మరియు 167లో భాగంగా ఉన్న 266.66 చ.గ.లు లేదా 222.92 చ.మీ.ల విస్తీర్ణం ప్లాట్ నెం.66 యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం.67, **దక్షిణం:** ప్లాట్ నెం.65, **తూర్పు:** ప్లాట్ నెం.47, **పడమర:** 50' వెడల్పు రోడ్డు (సెక్యూర్డు ఆస్తులు)	1) 25-03-2025 2) 24 మార్చి 2025 నాటికి రూ. 27,56,960/- (రూపాయలు ఇరవై ఏడు లక్షల యాభై ఆరు వేల తొమ్మిది వందల అరవై మాత్రమే) 3)ఎన్‌పిఏ తేది: 04.03.2025

రుణగ్రహీతలు/ మరియు సహ-రుణగ్రహీతలు/ హామీదారులు అయిన మీరు ఈ నోటీసు నుండి 60 రోజులలోగా పైన తెలిపిన విధముగా డిమాండ్ చేసిన పైన తెలిపిన మొత్తాన్ని మరియు తదుపరి వడ్డీతో చెల్లించవలసిందిగా కోరడమైనది, విఫలమైనలో పైన తెలిపిన సెక్యూరిటీలను అమలు చేసేందుకు చట్టం క్రింద చర్యలు తీసుకొనుటకు దిగువ సెంతకందారు ముందుకుసాగెదరు. చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించవలసిందిగా మిమ్మల్ని కోరడమైనది. వాస్తవంగా పైన తెలిపిన నిబంధనలలో నిర్దేశించిన కాల వ్యవధిలోగా సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొను హక్కు మీకు కలదు. సదరు చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం మీ సమ్మతి లేకుండా అమ్మకం, లీజు లేదా ఇతరత్ర ద్వారా పైన రెఫర్ చేసిన సెక్యూరిటీలను బదిలీ చేయుట నుండి మీరు నిషేధించబడినారని గమనించగలరు.

ప్రదేశము: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, డిసిబి బ్యాంక్ లిమిటెడ్
తేది: **05.04.2025**

రైల్లో బాలికకు లైంగిక వేధింపులు

వాష్ రూంలో వీడియో తీసిన నిందితుడు

అరెస్టు చేసిన రైల్వే పోలీసులు

మన తెలంగాణ/సిటీ బ్యూరో: రైలులో ప్రయాణిస్తున్న బాలికను లైంగికంగా వేధించిన సంఘటన వెలుగులోకి వచ్చింది. వాష్ రూంకు వెళ్లిన బాలికను నిర్భందించి నిందితుడు వీడియో తీశాడు. నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. బాధితురాలి తండ్రి ఫిర్యాదుతో పోలీసులు నిందితుడిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ నెల 2న ఒడిశాకు చెందిన ఓ వ్యక్తి తన భార్యాపిల్లలతో కలిసి రక్సెల్ సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్‌లో సికింద్రాబాద్‌కు బయలుదేరాడు. అర్ధరాత్రి 2 గంటల ప్రాంతంలో ఆయన పెద్దకుమార్తె (12) వాష్ రూంకు వెళ్లింది. అదే సమయంలో వెనుకే వెళ్లిన ఓ వ్యక్తి అక్కడే అరగంటపాటు ఆమెను బంధించి లైంగికంగా వేధించాడు. వేధింపులను మొబైల్ ఫోన్‌లో చిత్రీకరించాడు. బాలికను తర్వాత నిందితుడు వదిలి పెట్టడంతో వచ్చి విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పింది. వారు నిందితుడిని పట్టుకొని ఫోన్ పరిశీలించగా వీడియోలు బయటపడ్డాయి. దీంతో రైల్వే టోల్ ఫ్రీ నంబరు 139కి ఫోన్ చేసి విషయం చెప్పారు. రైల్వే పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు.

జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాళి

మనతెలంగాణ / హైదరాబాద్ : స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధానమంత్రి డా. బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకమని, దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. డా.బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతిని పురస్కరించుకొని బాబూజీ సేవలను ముఖ్యమంత్రి స్మరించుకున్నారు. పేదరికంలో జన్మించిన బాబూజీ అకుంఠిత దీక్షతో అత్యున్నత స్థానానికి ఎదిగారని ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు. జాతీయోద్యమంలో పాల్గొన్న బాబూజీ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ మంత్రివర్గంలో మంత్రిగా సేవలు అందించారని, కార్మిక సంక్షేమానికి పాటుపడ్డారని సిఎం అన్నారు. అంటరానితనం, కుల వివక్ష నిర్మూలనకు బాబూజీ పోరాడారని, దళితుల అభ్యున్నతికి పాటుపడ్డారని సిఎం గుర్తు చేశారు.

త్వరలో మరిన్ని ఇన్‌స్టంట్ బీర్ కేఫ్‌లు

బీర్ల కొరత రాకుండా ఎక్సైజ్ శాఖ ప్రణాళిక

మనతెలంగాణ/హైదరాబాద్: మరిన్ని ఇన్‌స్టంట్ బీర్ కేఫ్‌లకు అనుమతి ఇచ్చేందుకు తెలంగాణ ఎక్సైజ్ శాఖ సిద్ధమవుతోంది. గతంలో ఇచ్చిన కేఫ్‌లకు అదనంగా మర